www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 2 డిసెంబర్ 2025
5
కాకినాడ

తుని ఆసుపత్రి వైద్య సిబ్బంది సస్పెన్షన్

ప్రజాశక్తి-కోటనందూరు

తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఒక యువకునికి సర్జికల్ బ్లేడును కాలు లోపలే ఉంచి కుట్లు వేసిన ఉదంతంలో పలువురు వైద్యులపై ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వేటు వేశారు. కుట్టువేశారు. ఎస్.అన్నవరానికి చెందిన కొప్పిరెడ్డి చిన్న రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అతడికి శస్త్రచికిత్స ద్వారా స్టీలురాడ్ వేశారు. కాలు నొప్పి ఎక్కువ అవడంతో ఎక్స్‌రే ద్వారా సర్జికల్ బ్లేడ్ లోపల ఉన్నట్టు గుర్తించారు. దీనిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ విచారణకు ఆదేశించారు. విచారణ చేసిన ప్రత్యే వైద్య బృందం మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు నివేదిక అందజేశారు. దీనిపై వైద్యుడు సత్యసాగర్, స్టాఫ్ నర్సు పద్మావతిని సస్పెండ్ చేయాలని ఆయా శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.

దిత్వా తుపానుతో ఆందోళన

- కళ్లాల్లోనే ధాన్యం
- పంటను కాపాడుకునే పనిలో అన్నదాతలు
- ప్రత్యామ్నాయం చూపాలంటున్న రైతులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

వరుస విపత్తులతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. ఇప్పటికే అప్పులు చేసి పెట్టుబడులు పెడుతున్న రైతాంగానికి వ్యవసాయం కలిసి రావడం లేదు ప్రభుత్వ విధానాల వల్ల పెరుగుతున్న పురుగుమందుల ధరలు, మద్దతు ధర దక్కకపోవడం, పాలకుల తప్పిదాలు, అధికారుల నిర్లక్ష్యం వల్ల సాగునీరు సక్రమంగా అందకపోవడం వంటి అనేక సమస్యలతో రైతాంగం కొట్టుమిట్టాడుతోంది. మరోవైపు ప్రకృతి వైపరీత్యాలు సైతం అన్నదాతను వెంటాడుతూనే న్నాయి. దీంతో ఏటా ఖరీఫ్, రబీ సీజన్లలో నష్టపోతూనే ఉన్నారు. ఇప్పుడు ఖరీఫ్ పంట మరికొన్ని రోజుల్లోనే చేతికి అందుతుంది అనుకుంటున్న సమయంలో మరో తుపాను 'దిత్వా' వచ్చి పడింది. జిల్లాపై పెద్దగా ప్రభావం ఉండదని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నా జిల్లాలో రెండు రోజుల క్రితం విస్తారంగా వర్షాలు కురిశాయి. సోమవారం వాతావరణం మబ్బులతో కనిపించింది. దీంతో యంత్రాల ద్వారా వరి కోతలు కోసిన రైతులు ధాన్యాన్ని కల్లాల్లోనే ఉంచేశారు. 50 శాతం పొలాల్లో కోతలు పూర్తవగా ధాన్యమంతా చాలా వరకూ రోడ్డు పక్కన కళ్లాల్లోనే ఉండిపోయింది.

ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడల్లా అనేక కష్టాలను ఎదుర్కొంటున్నాం. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం నిబంధనల పేరుతో కొనుగోలు చేయడం లేదు. వాతావరణ పరిస్థితులకు భయపడి యంత్రాల ద్వారా చేసుకున్నప్పటికీ కల్లాల సౌకర్యం ఉండడం లేదు. దీనివల్ల చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. నిబంధనలు సడలించి ఇటువంటి సమయాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.

\- బెజవాడ దివాణం, రైతు, సామర్లకోట.

రెండు రోజులపాటు తుపాను ప్రభావంతో వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికల తరుణంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. తేమ శాతాన్ని తగ్గించుకునేందుకు నానా తంటాలూ పడుతున్నారు.

ఈ ఏడాది జిల్లాలో 2.35 ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ సుమారు 50 శాతం వరకు యంత్రాల ద్వారా కోతలు పూర్తయ్యాయి. గత మొంథా తుపాను నష్టం నుంచి రైతులు ఇంకా తేరుకోలేదు. దిగుబడి పూర్తిగా దిగజారిపోయింది. ఎకరాకు సరాసరి 30 బస్తాలు దిగుబడి రావాల్సి ఉండగా అనేకమంది రైతులకు 5 నుంచి 10 బస్తాల వరకూ తగ్గిపోతుంది. అనేకమంది రైతులు పూర్తిగా నష్టపోయిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో 60 వేల ఎకరాల్లో రైతులకు గత తుపాను వల్ల నష్టం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేసి ప్రభుత్వానికి నష్టపరిహారం కోసం నివేదికలు పంపారు. నేటికీ పరిహారం విడుదల కాలేదు.

యు.కొత్తపల్లి మండలం ఎండపల్లిలో రోడ్డు పక్కన ధాన్యం రాశి

పంటను కాపాడుకునేందుకు తంటాలు

ప్రస్తుతం తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కాపాడుకునేందుకు రైతులు అనేక విధాలుగా అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే కళ్లాల సౌకర్యం లేకపోవడంతో రాష్ట్ర, జాతీయ రహదారుల వెంబడి ధాన్యం ఆరబెట్టుకుంటున్నారు. ప్రభుత్వం 17 శాతం నిబంధన విధించడంతో రెండు నుంచి మూడు రోజులపాటు ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు అవస్థలు ఎదుర్కొంటున్నారు. దీంతో అదనపు ఖర్చులు తప్పడం లేదు. ఇప్పుడు తుపాను వల్ల రెండు రోజుల నుంచి ధాన్యాన్ని ఆరబెట్టుకునే అవకాశం లేకుండా పోయింది. దీంతో తేమ శాతం మరింత పెరిగి రైతులకు భారం ఎక్కువకానుంది. ప్రకృతి వైపరీత్యాలు వస్తున్న సందర్భంలో తమకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను చూపాలని రైతులు కోరుతున్నారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో నిబంధనలను సడలించి ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాలని కోరుతున్నారు. గతంలో ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు ప్రభుత్వమే వ్యవసాయ శాఖ ద్వారా బరకాలను అందించేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. కల్లాల సౌకర్యం కల్పించాలని అనేకేళ్లుగా రైతులు కోరుకున్నప్పటికీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. దీంతో తుఫానులు వస్తున్నప్పుడల్లా రైతులు భారీగా నష్టపోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది.

అన్నదాత కుదేలు

వరుస విపత్తులతో అన్నదాత తీవ్రంగా నష్టపోతున్నాడు. వీరిని అన్ని విధాలా ఆదుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ నిబంధనల పేరుతో ప్రభుత్వం నుంచి సాయం అందించేందుకు అనేక కొర్రీలు పెడుతోంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్భాటంగా ప్రారంభించినప్పటికీ 17 శాతం తేమ నిబంధన పెట్టడంతో అనేకమంది ప్రైవేటు వ్యాపారులకు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. మరోవైపు కనీసం మద్దతు ధర కూడా సరిపోవడం లేదు. ఇంకోవైపు తుపాను వల్ల నష్టపోయిన రైతాంగానికి పరిహారం ఇచ్చేందుకు సైతం నిబంధనలు పెట్టింది. 33 శాతానికి పైగా పంట నష్టం జరిగితేనే పరిహారం అంటూ చెబుతోంది. దీంతో అనేకమంది పరిహారానికి నోచుకోని పరిస్థితి ఏర్పడింది.

తీర్మానాలను వివరిస్తున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్

విద్యారంగ సమస్యలపై పలు తీర్మానాలు

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక రథాలపేట అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో సోమవారం ఎస్ఎఫ్ జిల్లా మహాసభల్లో విద్యారంగ సమస్యలపై పలు తీర్మానాలు చేశారు. అనంతరం 19 మందితో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని, డిగ్రీ కళాశాలలో అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని, ఎయిడెడ్ జూనియర్ కళాశాలకు పాఠ్యపుస్తకాలు అందజేయాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని, అమ్మాయిలకు రక్షణ కల్పించాలని, సంక్షేమ హాస్టల్స్‌కు శాశ్వత భవనాలు నిర్మించాలని, విద్యార్థినులకు ఉచితంగా సానిటరీ నాప్కిన్స్ అందించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, విద్యార్థి సంఘాలకు విద్యా సంస్థల్లో ప్రవేశాన్ని నిషేధిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని, పెండింగ్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని తీర్మానించినట్టు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు పి.రామ్మోహన్ తెలిపారు.

జిల్లా అధ్యక్షుడు లోవరాజు



కార్యదర్శి సూరిబాబు

నూతన జిల్లా కమిటీ ఎన్నిక

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీని 19 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా సిహెచ్.లోవరాజు, ఎం.గంగాసూరిబాబు, ఉపాధ్యక్షులుగా జి.శ్రీకాంత్, సిహెచ్.సాహిత్, కె.సిద్దు, జి.చిన్ని, జిల్లా సహాయ కార్యదర్శులుగా సంజయ్, వాసుదేవ్, సత్యం, అమత జిల్లా కమిటీ సభ్యులుగా జయరాం, ఉదయ్ కుమార్, ఏసుబాబు, వడ్డికాసులు, మణికంఠ, నాని, తేజ, సంతోష్, రవి, విపిన్ కుమార్ ఎన్నుకున్నారు.

పిజిఆర్ఎస్ అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో డిఆర్ఒ జె.వెంకటరావు తదితర అధికారులు ప్రజల నుంచి పలు అంశాలపై మొత్తం 388 అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని డిఆర్ఒ వెంకటరావు అధికారులను ఆదేశించారు. అర్జీదార్లు తమ అర్జీల స్థితిని తెలుసుకోవాడానికి 1100 నెంబరుకు నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. అర్జీదారులు, Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చునని డిఆర్ఒ తెలిపారు.

అర్జీలను స్వీకరిస్తున్న డిఆర్ఒ జె.వెంకటరావు

రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-కాకినాడ

నగరంలో కాలువల్లో, రోడ్లపై చెత్త వేస్తే ఇకపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వివి.సత్యనారాయణ హెచ్చరించారు. సోమవారం జగన్నాథపురంలోని 25వ డివిజన్ పరదేశమ్మపేట, నాగరాజుపేటలలో శానిటేషన్ నిర్వహణ పనులను ఆయన పరిశీలించారు. అక్కడి టీ స్టాల్ వద్ద గ్లాసులు రోడ్డుపైన పడేయడం గమనించి షాప్ యజమానిని పిలిపించి చెత్త రోడ్డుపై పడేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పారిశుధ్య కార్మికులు ప్రతిరోజూ చెత్త సేకరణకు వస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పౌరులు పురమిత్ర యాప్‌ను వినియోగించి తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కెటి.సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ దళే పృథ్వీచరణ్, వాటర్ వర్క్స్ డిఇ లక్ష్మీనారాయణ, శానిటేషన్ సూపర్‌వైజర్ రాంబాబు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ అప్పారావు పాల్గొన్నారు.

పీడీ సిహెచ్.లక్ష్మికి వినతిపత్రం ఇస్తున్న వర్కర్లు

డిసెంబర్ 12న అంగన్‌వాడీల ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు డిసెంబర్ 12న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.పద్మావతి, ఏరుబండి చంద్రావతి తెలిపారు. దీనికి సంబంధించి సోమవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సిహెచ్.లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేతనాలు పెంపుదల, సెల్ ఫోన్స్ ఇవ్వాలని, అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, మినీ వర్కర్స్ ప్రపోజల్ ఇవాలని, మెనూకు సరిపడా బిల్లులు చెల్లించాలని తదితర సమస్యలు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించేంత వరకూ పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీసు బేరర్స్ టి.నాగమణి, జి.రామలక్ష్మి, రమణమ్మ, తులసి, ధనలక్ష్మి, వీరమణి పాల్గొన్నారు.

పెంచలయ్య హంతకులను శిక్షించాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్, తాళ్లరేవు

నెల్లూరులో గంజాయి అమ్మకాలను అడ్డుకున్నందుకు పెంచలయ్యపై అత్యంత దారుణంగా కత్తులతో దాడి చేసి చంపిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. సోమవారం వలసపాకల, సుందరయ్య కాలనీ, సిఐటియు కార్యాలయంలో పెంచలయ్య చిత్రపటానికి పూలమాలేసిన నివాళులర్పించారు. సుందరయ్య కాలనీలో కొవ్వొత్తుల ర్యాలీ, మానవహారం నిర్వహించారు. అనంతరం సభలో సిఐటియు రూరల్ మండల కార్యదర్శి టి.రాజా, చింతపల్లి అజయ్ కుమార్ మాట్లాడారు. అనిల్, నాగేంద్ర, రామకృష్ణ, శ్రీహరి, నూకరాజు, సింహాద్రి, సురేంద్ర, విశ్వనాథ్, కష్ణ, శ్రీను, త్రిమూర్తులు, నిత్యశ్రీ, యేసు, తేజశ్రీ, దుర్గాప్రసాద్, రిషిత, దీక్షిత, యక్షిత, ప్రత్యూష, చెర్రీ, తరుణ్, కావ్య, మణికంఠ పాల్గొన్నారు.

తాళ్లరేవు నెల్లూరులో ప్రజా నాట్యమండలి కళాకారుడు కె. పెంచలయ్యను హత్యచేసిన గంజాయి మూకలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ తాళ్లరేవులో సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నా లో ప్రజా సంఘాల మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు, వళ్ళు రాజు బాబు మాట్లాడారు. గంజాయి మూకల ఆగడాలను ప్రశ్నించినందుకే పెంచలయ్యను హత్య చేశారన్నారు. ఇలాంటి గంజాయి దందాలు మండలంలో కూడా జరుగుతున్నాయని వాటిని అరికట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు తాహసిల్దార్ త్రినాధరావుకు వినతిపత్రం అందజేశారు. ప్రజా సంఘాల ప్రతినిధులు దడాల అబ్బులు, దుప్పి అదష్టదీపుడు, గోడి భాస్కరరావు, నేరేడుమిల్లి త్రిమూర్తులు, మురమళ్ళ ఇస్సాక్, నేరేడుమిల్లి ప్రకాశరావు, కెఎస్ శ్రీనివాస్, వెంకటలక్ష్మి, సుబ్బలక్ష్మి, శ్రీదేవి పాల్గొన్నారు.

కాకినాడలో నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు

పాఠశాల వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

కుల వివక్షపై విద్యార్థుల ఆందోళన

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

విద్యాబుద్ధులు నేర్పవలసిన ఉపాధ్యాయులే కుల వివక్ష చూపారని ఎండపల్లి జెడ్‌పి పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు సోమవారం పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. గతంలో ఇద్దరు విద్యార్థుల మధ్య వివాదం చోటు చేసుకోవడంతో దళిత విద్యార్థులను దూరం పెట్టి హెచ్ఎం విద్యార్థులను కులం పేరతో దూషించినట్టు విద్యార్థులు తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో స్కూల్ వద్ద విద్యార్థులతో తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. దూషిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న యు.కొత్తపల్లి పోలీసులు హైస్కూల్ వద్దకు చేరుకున్నారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఎంఇఒ, పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిఇఒ రమేష్

విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేసి విద్యార్థుల అభివృద్ధికి దోహదపడాలని డిఇఒ పి.రమేష్ తెలిపారు. సోమవారం చేబ్రోలు ఆదర్శ కళాశాలలో ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు సృజనాత్మకను మెరుగుపరచి భారత పౌరులుగా సమాజానికి మంచి పనులు అందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందనిన్నారు. విద్యార్థులు సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో నేర్పించకపోతే పై తరగతులకు వెళ్లే కొలదీ విద్యాభివృద్ధిలో వెనక పడతారని, అందుకు ప్రాథమిక స్థాయిలోనే విద్యాభివృద్ధికి విద్యార్థుల మనస్తత్వాన్ని అభిరుచిని తెలుసుకుని బోధన చేయాలని, మంచి లక్షణాలు వారిలో పెంపొందించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఎంఇఒలు వెన్నా శ్రీనివాస్, బి.వెంకట శివప్రసాద్ పాల్గొన్నారు

సామాజిక పింఛన్ల పంపిణీ

జిల్లావ్యాప్తంగా సోమవారం సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఎంఎల్ఎలు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ ప్రతి నెలా ఒకటో తేదీనే అర్హులైన ప్రతి పౌరుని ఇంటి వద్దకే పెన్షన్లు చేరే విధంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలన కొనసాగిస్తోందని కాకినాడ సిటీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అన్నారు. స్థానిక 30వ డివిజన్‌లో పెన్షన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వివి.సత్యనారాయణ, అదనపు కమిషనర్ కెటి.సుధాకర్, హెల్త్ ఆఫీసర్ పృథ్వీచరణ్ పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి 49, 50 డివిజన్లు, వలసపాకల, వాకలపూడి గ్రామాల్లో టిడిపి శ్రేణులతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. వనపర్తి వీరభద్రరావు, పలివెల త్రిమూర్తులు, పాలిక ఉషారాణి, సూర్యప్రకాశ్, పలివెల గాయత్రి పాల్గొన్నారు.

కాకినాడలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ కొండబాబు

ఏలేశ్వరం ఎంఎల్ఎ వరుపుల సత్య ప్రభ ఐదో వార్డులో పెన్షన్లు అందజేశారు. మేడిశెట్టి సూర్యకిరణ్, కౌన్సిలర్లు భోదిరెడ్డి గోపాలకష్ణ, మూ మోదీ నారాయణస్వామి, మసిరపు బుజ్జి, కోణాల వెంకటరమణ, ఎండగుండి నాగబాబు, పెంద్ర శ్రీను ఉన్నారు.

కరప ఎంఎల్ఎ పంతం నానాజీ నడకుదురులో పింఛన్లు పంపిణీ చేశారు.

గండేపల్లి డిఆర్‌డిఎ పీడీ జి.శ్రీనివాసరావు నీలాద్రిరావుపేటలో పింఛన్లు పంపిణీ చేశారు. ఎంపిడిఒ కర్రి హరికృష్ణ సత్యారెడ్డి, ఎఒ కర్రి చందద్రావు, పంచాయతీ కార్యదర్శి బిక్కిన బాల వీరేంద్ర చౌదరి పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ సత్యప్రభ

డిప్యూటీ ఎంపిడిఒల బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- తాళ్లరేవు, కరప, యు.కొత్తపల్లి

తాళ్లరేవు మండల డిప్యూటీ ఎంపిడిఒగా విజెవి.రమణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కోరంగి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రమణ ఉద్యోగోన్నతిపై డిప్యూటీ ఎంపిడిఒగా నియమితులయ్యారు. ఆయన గతంలో తాళ్లరేవు మండల ఇన్‌ఛార్జి ఇఒపిఆర్‌డిగా పని చేశారు.

కరప డిప్యూటీ ఎంపిడిఒగా కర్రి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఆయనను పలువురు అభినందించారు.

యు.కొత్తపల్లి ఎన్.శ్రీనివాసరావు డిప్యూటీ ఎంపిడిఒగా నియమితులైనట్టు ఎంపిడిఒ లక్ష్మి రెడ్డి తెలిపారు. ఉప్పాడ పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు ప్రమోషన్‌పై నియమితులయ్యారు.

నేడు గొల్లప్రోలు మండల సమావేశం

ప్రజాశక్తి-గొల్లప్రోలు

ఎంపిపి అరిగెల అచ్చియమ్మ అధ్యక్షతన మంగళవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సెలెట్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు హాజరవ్వాలని ఆయన తెలిపారు.

కార్టూ'నిజం'

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

టిడ్కో కాలనీ సమస్యలపై వినతి

ప్రజాశక్తి - పెద్దాపురం

వాలుతిమ్మాపురం రహదారిలోని టిడ్కో కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కాలనీలో ఉన్న వీధి దీపాలు వెలగడం లేదని, పార్కింగ్ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయని, పారిశుధ్య, డ్రైనేజీ నిర్వహణ రోజూ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి రామకుమార్ పాల్గొన్నారు.

ఆత్మ కమిటీ చైర్మన్‌గా చంద్రశేఖర్

ప్రజాశక్తి -కరప

ఆత్మ నూతన కమిటీ చైర్మన్‌గా నడకుదురుకు చెందిన జనసేన నాయకుడు గొల్లపల్లి చంద్రశేఖర్, ఎంఎల్ఎ పంతం నానాజీ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. కరప సబ్ డివిజన్ కార్యాలయంలో కరప, కాజులూరు తాళ్లరేవు వ్యవసాయ శాఖ అధ్యక్షతన ఆత్మ కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యమ్రంలో నురుకుర్తి వెంకటేశ్వరరావు, పెంకే శ్రీనివాస్ బాబా, ఒఎ ఐ.సత్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్రగడ రమేష్, భోగిరెడ్డి కొండబాబు, బండారు మురళి, యండమూరు సర్పంచ్ మారెళ్ల శివ, అనుకల రాంబాబు, నల్లె ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.



ఎంఎల్ఎ నానాజీ, చంద్రశేఖర్‌ను సత్కరిస్తున్న పార్టీ నాయకులు



అవార్డ్ అందుకుంటున్న డాక్టర్ మంజుషా

డాక్టర్ మంజుషాకి ఎక్సలెన్స్ అవార్డ్

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక ఎంఎస్ మల్టీ స్పెషాలిటీస్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ మంజుషా సలాదికి టైం హెల్త్ ఎక్సలెన్స్ అవార్డు వచ్చినట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 2025 సంవత్సరానికి టైమ్స్ హెల్త్ ఎక్సలెన్స్ అవార్డు అందజేసినట్టు తెలిపారు. గైనకాలజీ, మహిళల ఆరోగ్య సంరక్షణలో సేవా నైపుణ్యం విభాగంలో తనకు ఈ అవార్డు వచ్చిందని తెలిపారు. అవార్డ్ అందుకున్న డాక్టర్ మంజుషాను పలువురు అభినంధించారు.

నేరాలు ఘోరాలు

ఏలేరు పంట కాలువలో మృతదేహం

ప్రజాశక్తి - జగ్గంపేట

కిర్లంపూడి మండలం వేలంక ఏలేరు పంట కాలువలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మతదేహం లభ్యమైనట్లు సిఐ వైఆర్కె.శ్రీనివాస్ తెలిపారు. అతని వయస్సు 35 నుంచి 40 ఏళ్ల ఉంటుందని,నీలం కలర్ షార్ట్ నిక్కరు ధరించాడని తెలిపారు. అతడి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే 9440796529, 8440904834, 9440796508 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడ గౌతమి గోదావరి నది మధ్యలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఎస్ఐ జి.నరేష్ తెలిపిన వివరాలు ప్రకారం..సుమారు 50 నుంచి 60 ఏళ్ల మధ్య లోపు వయసు గల వ్యక్తి గోదావరి నదిలోని ఇసుకలో మృతి చెందివున్నట్లు స్థానికుల ద్వారా సమాచారం అందిందన్నారు. దీంతో సిబ్బందితో కలిసి మృతదేహాన్ని బయటకు తీశామన్నారు. మృతుడు తెల్ల బనియన్, నల్ల ప్యాంటు ధరించినట్లు తెలిపారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

తాపీ పనులు చేసుకుని జీవించే కె.సూరంపాలెం గ్రామానికి చెందిన వాసంశెట్టి శివ సూర్యనారాయణ (24) సోమవారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. పి.నాయకంపల్లిలో ఒక డాబాపై పిట్టగోడ కట్టేందుకు ఐరన్ ఊచలను మేడ పైకి తెచ్చే క్రమంలో ప్రమాదవశాత్తు ఇంటిపై ఉన్న 11 కెవి విద్యుత్ వైరు ఊచలకు తగిలి విద్యుత్ షాక్‌కు గురై చనిపోయినట్టు మృతుడు మేనమామ సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శివ నాగబాబు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలు అరెస్ట్

ప్రజాశక్తి- రాజానగరం

రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాన్స్ ఫార్మర్లు, విద్యుత్ తీగలు దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం వారిని కోర్టుకు తరలించారు. దీనిపై ఎస్ఐ జివివి సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు మండలంలో కానవరం శివారు కొప్పుశెట్టి వీరబాబు పామాయిల్ తోటలో విద్యుత్ ట్రాన్స్‌ఫర్ చోరీకి గురైంది. ఈ మేరకు వీరబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు. కొంతమూరు చెందిన షేక్ అక్బర్, పొడుగు వంశీ, బిక్కవోలు శివకుమార్, షేక్ మైనుదీన్, మాసిగిరి దుర్గయ్య నిందితులుగా గుర్తించారు. వారిని అరెస్టు చేశారు. వీరి నుంచి ట్రాన్స్‌ఫార్మర్‌లోని 35 కేజీల కాపర్ వైరును స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రెండు లక్షలు ఉందని ఎస్ఐ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామన్నారు.

పాస్టర్స్ అధ్యక్షునిగా జాన్ పాల్

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట మండల పాస్టర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా ఎ.జాన్‌పాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ ఇ.బ్లెస్సింగ్ ఆధ్వర్యంలో పాస్టర్ అసోసియేషన్ కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్య ప్రసంగికులుగా అంతర్జాతీయ వార్తమానికులు పాస్టర్ జఫన్య శాస్త్రి పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జాన్ పాల్, కార్యదర్శిగా పి.ఆనంద్ బాబు ఎన్నుకున్నారు.

పిజిఆర్ఎస్‌కు 32 అర్జీలు

ప్రజాశక్తి -పిఠాపురం

పట్టణంలోని స్థానిక పాడా కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాడా ఇన్‌ఛార్జి పీడీ శ్రీనివాసరావు పాల్గొని ప్రజలు నుంచి వివిధ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌కార్యక్రమంలో వివిధ అంశాలపై 32 అర్జీలు అందాయని తెలిపారు. వీటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి -గొల్లప్రోలు

మండల పరిధిలో ఇంటి పనుల వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్టు ఎంపిడిఒ ఎన్.సెలెట్ రాజు తెలిపారు. శనివారం మండలంలోని చెందుర్తిలో పన్నుల వసూళ్లలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు గ్రామాభివృద్ధి కోసం ఇంటి పన్నులు చెల్లించాలని తెలిపారు. బకాయి పడిన పలువురు ఇంటి పన్నులు చెల్లించారు. వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ విద్యాసాగర్ కుమార్, సర్పంచ్ అల్లిపాప నూకరాజు, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

వివరాలు వెల్లడిస్తున్న ఆలయ ఇఒ

భీమేశ్వర దేవస్థానానికి రూ.1,62,333 ఆదాయం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట భీమేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఉన్న తాత్కాలిక షాపుల లైసెన్సు హక్కుల కోసం సోమవారం నిర్వహించిన టెండర్‌ల ద్వారా మొత్తం రూ.1,62,333 ఆదాయం అదనంగా వచ్చినట్లు ఆలయ ఇఒ బళ్ల నీలకంఠం, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కంటే జగదీష్ మోహన్ తెలిపారు. ఈ వేలంలో వడ్డి ఫణింద్ర కుమార్, మండలి సభ్యులు తాతపూడి సత్య, అరుణ వంశీ, గొల్తి సత్యనారాయణ, అలోక్ చంద్ర జైన్, కొండపల్లి సత్యవాణి, మందపల్లి భాను వెంకట పద్మ పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డ్స్‌కు జీతాలు పెంచాలి

ప్రజాశక్తి -కాకినాడ

కాకినాడ జిజిహెచ్‌లో సెక్యూరిటీ నిర్వహణ చేస్తున్న కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు కార్మికులతో తక్షణమే చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని సిఐటియు అనుబంధ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ డిమాండ్ చేసింది. సోమవారం సెక్యూరిటీ గార్డ్స్ సమావేశంలో సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడారు. జిజిహెచ్‌లో జూన్ నెలలో సెక్యూరిటీ కాంట్రాక్ట్ ప్రారంభించిన కార్తికేయ సంస్థ ప్రతినిధులు సిఐటియు అనుబంధ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్‌తో రెండు దఫాలు చర్చలు జరిపినా పూర్తిస్థాయిలో ఒప్పందం జరగలేదన్నారు. జిఒ ప్రకారం పెరిగిన ధరలకు అనుగుణంగా సెక్యూరిటీ గార్డ్స్ జీతాలు పెంచాలని, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, కార్మికుల తరపున రాతపూర్వకంగా ఇచ్చిన డిమాండ్స్‌పై కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు కార్మికులతో తక్షణమే చర్చలు జరిపి రాతపూర్వక ఒప్పందం జరిపించాలని సిఐటియు డిమాండ్ చేశారు. సిఐటియు నగర కమిటీ సభ్యుడు సిహెచ్.విజయ్ కుమార్ మాట్లాడుతూ జిజిహెచ్‌లో సెక్యూరిటీ గార్డ్స్ సిఐటియు అనుబంధంగా రావడం అభినందనీయమన్నారు. సెక్యూరిటీ గార్డ్స్ సమస్యల పరిష్కారంలో శానిటేషన్ వర్కర్స్ అండగా నిలబడతామని తెలిపారు. ఈ సమావేశంలో సెక్యూరిటీ గార్డ్స్ ధర్మ, భాగ్యలక్ష్మి, భాస్కరరావు, సోమరాజు, అప్పన్న, దుర్గ, కుమారి, బాలరాజు, శ్రీనివాస్, దీపక్, రమేష్, శేషు, వివియన్ కుమార్, ఎం. రవి తదితరులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డ్స్‌తో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

తోకల ప్రసాద్ ప్రకటనకు సిఐటియు ఖండన

జిజిహెచ్‌లో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి తోకల ప్రసాద్ వైఖరి నచ్చకపోవడం వల్ల ఇటీవల కొంతమంది సెక్యూరిటీ గార్డ్స్ సిఐటియు సంఘానికి అనుబంధంగా వచ్చారని సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ కార్యదర్శి కె.భాగ్యలక్ష్మి ప్రకటనలో తెలిపారు. దీనిపై ఎఐటియుసి నేత తోకల ప్రసాద్ ప్రకటన చాలా విడ్డూరంగా ఉందన్నారు. సిఐటియు ఎల్లవేళలా కార్మికుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధిగా కృషి చేస్తుందని, మహిళలను గౌరవించడంలో ముందు వరుసలో ఉంటుందన్నారు. కార్మికుల మధ్య తగవులు పెట్టే తోకల ప్రసాద్ వంటి నాయకులకు సరైన సమయంలో కార్మికులే తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు.

ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహనా ర్యాలీలు నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎయిడ్స్, లెప్రసీ విభాగం ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ చేపట్టారు. వైద్య ఆరోగ్య శాఖ జిల్లా కార్యాలయంలో వద్ద డిఎంహెచ్ఒ డాక్టర్ జె.నరసింహ నాయక్ ఈ ర్యాలీని ప్రారంభించారు. బెలూన్ ఎగురవేశారు. ఈ ర్యాలీ అక్కడి నుంచి స్థానిక బాలాజీ చెరువు వరకూ సాగింది. అక్కడ పాఠశాల, కళాశాల విద్యార్థుల, పారా మెడికల్ విద్యార్థులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది మానవహారం చేపట్టారు. ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశపు హాల్లో ట్రైనీ కలెక్టర్ మనీషా రెడ్ క్రాస్ చైర్మన్ వైడి రామారావు పోషకాహార కిట్లను చిన్నారులకు అందజేశారు. ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఎయిడ్స్ దినోత్సవం జరిపినట్లు అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు తెలిపారు.

జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ దేవరపల్లి చెన్నారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీస్వామి వివేకానంద విద్యా సంస్థల్లో కరస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో దినోత్సవాన్ని నిర్వహించారు.

కాకినాడలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

పెద్దాపురం పిఎం జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థులు, ఎన్‌సిసి క్యాడెట్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్‌సిసి ఆఫీసర్ సనపల సత్యనారాయణ, నవోదయ ప్రిన్సిపల్ బి.సీతాలక్ష్మి, హేమలత, రాజ్యలక్ష్మి, మధుబాల, జి.నగేష్, కృష్ణవేణి పాల్గొన్నారు. మహారాణి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మేడిశెట్టి తాతాజీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ భానుమూర్తి, సత్యనారాయణ మూర్తి, జయలక్ష్మి, నవ భావన, శ్రీకృష్ణ, ప్రేమ జ్యోతి, శేఖర్ బాబు పాల్గొన్నారు.

గండేపల్లి ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో రంగంపేట మండలం వెంకటాపురంలో అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవిశంకర్ తెలిపారు. పంచాయతీ సర్పంచ్ ముంగి గంగరాజు, కార్యదర్శి సౌజన్య, విఆర్ఒ రామారావు ర్యాలీని ప్రారంభించారు.

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సునీత భారీ ర్యాలీ చేపట్టారు.

తాళ్లరేవు గాడిమొగ పి.హెచ్.సి వైద్యురాలు జయ భార్గవి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపిహెచ్ఇఒ బొడ్డు కుమార్, హెచ్ఎస్ రంజన్, రాణి, కుమారి, కాలా చిన్న పాల్గొన్నారు.

గండేపల్లిలో..

తునిలో సిసి రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి -కోటనందూరు

సిసి రోడ్లను, డ్రైనేజీలను నిర్మించి ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తామని ప్రభుత్వ విప్, తుని ఎంఎల్‌ఎ యనమల దివ్య అన్నారు. సోమవారం తుని పట్టణంలో రామకృష్ణ కాలనీ శివారున రూ.7 లక్షలతో నిర్మించిన నూతన సిసి రోడ్డును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సుమారు రూ.80 కోట్ల నిధులతో తుని, తుని రూరల్, కోటనందూరు, తొండంగిలో అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. చింతంనీడి అబ్బాయి, సొసైటీ అధ్యక్షుడు పోలిశెట్టి రామలింగేశ్వర రావు, యనమల రాజేష్, అప్పన రమేష్, సాంబరువెంకన్న, బండారు లక్ష్మణరావు, కందుకూరి సూరిబాబు, సానా సూరిబాబు, ఉమ్మడి దుర్గ, గొర్లి సూరిబాబు, మట్ల గణేష్, పూడి శ్రీను, యాదరాసు నవీన్, గానుగుల సతీష్, బద్ది మోహన్, మోతుకూరి వెంకటేష్ పాల్గొన్నారు.

ఉత్తమ వైద్యాధికారిగా సౌజన్య

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ వైద్యాధికారిగా నాగులపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సౌజన్య అవార్డు అందుకున్నారు. హెచ్ఐవి టెస్టులు చేయడంలో జిల్లాలో ఉత్తమ వైద్యాధికారిగా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా ద్వారా అవార్డు అందుకోవడంతో పిహెచ్‌సి సిబ్బంది అభినందనలు తెలిపారు.

హిందూ దేవికి ఉత్తమ పురస్కారం

ప్రజాశక్తి -కోటనందూరు

సూరప్పు రాజుపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని పొలమరశెట్టి హిందూ దేవి శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వహించిన ఇంటర్నేషనల్ టీచర్స్ డే సెలబ్రేషన్స్ అవార్డ్స్-2025కు ఎంపికయ్యారు. విద్యాబోధనలో వినూత్న విధానాలను అనుసరిస్తూ, రాష్ట్ర స్థాయిలో శిక్షణలను ఇస్తూ, టిఎల్ఎం, కృత్యాధార బోధనలు ఉపయోగించి విద్యార్థులకు బోధన అందిస్తున్నారు. ఎంఇఒలు శ్రీనివాస్, రామశేఖర్ ఆమెకు అభినందనలు తెలిపారు.

సత్య దేవునికి ఆస్తి దానం

ప్రజాశక్తి శంఖవరం

అన్నవరం సత్యనారాయణ స్వామికి దాత ఒకరు తన స్థిరాస్తి గల ఇంటిని దానం చేశారు. అన్నవరం గ్రామానికి చెందిన లింగంపల్లి సోమన్న దొర కుమారుడు వెంకట సూర్య సత్యనారాయణ సుమారు రూ.40 లక్షల విలువైన రెండు సెంట్ల పెంకుటింటి డాక్యుమెంట్స్‌ను సోమవారం ఇఒ సుబ్బారావుకు అందజేశారు.

ఆదిత్య ఫోరెన్సిక్స్ పత్రిక విడుదల

ప్రజాశక్తి -గండేపల్లి

దేశంలో తొలి ఫోరెన్సిక్ సైన్స్‌కు అంకితమైన ద్వైమాసిక పత్రిక ఫోరెన్సిక్స్‌ను ఎపి ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ జి.పాలరాజు సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ సైన్సెస్ అసోసియేట్ డీన్ విలాస్ అనిల్ చవాన్, బివిఎస్ఎస్.ఉదయనాథ్ పాల్గొన్నారు.

వితంతువులకు మంత్రి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

భర్తలను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ముగ్గురు వితంతువులకు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆర్థిక సాయాన్ని అందించారు. కె గంగవరం మండలం సత్యవాడ గ్రామానికి చెందిన సుంకర కనకలక్ష్మి, మచ్చ సూరమ్మ, మచ్చ తులసి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. స్థానిక కూటమి పార్టీల నాయకుల సూచన మేరకు వారికి రూ25 వేలను అందజేశారు. మంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంఎల్‌ఎ శిరీషను కలిసిన అప్పారావు

ప్రజాశక్తి -ప్రత్తిపాడు

ఎంఎల్‌ఎతో అప్పారావు

ప్రత్తిపాడు మండలం సుబ్బారెడ్డి సాగర్ ప్రాజెక్ట్ చైర్మన్ ఇళ్ల అప్పారావు రంపచోడవరం నియోజక వర్గం అడ్డతీగల మండలంలో బూత్ కమిటీ అబ్జర్వర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా రంప చోడవరంలో ఎంఎల్‌ఎ మిరియాల శిరీషాదేవిని అప్పారావు కలిశారు. ఎంఎల్‌ఎను కలిసిన అనంతరం అప్పారావు మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకం ఉంచి అబ్జర్వర్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో బూత్ కమిటీలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యులు పాత్ర కీలకమన్నారు.

ఘనంగా ఫుడ్ అండ్ ఫన్ ఫెస్టివల్

ప్రజాశక్తి - పెద్దాపురం

దివిలిలో తిరుమల ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో సోమవారం నిర్వహించిన ఫుడ్ అండ్ ఫన్ ఫెస్టివల్‌ను తిరుపతి సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి ప్రారంభించారు. మాజీ సర్పంచ్ కొత్తిం వెంకట శ్రీనివాసరావు, వి.చక్రరావు, ఎంపిటిసి బి.ప్రసాద్, కిట్స్ కళాశాల ఎఒ పెద్దకాపు ఫన్ గేమ్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఆర్ కళాశాల చైర్మన్ మొయిళ్ల చంటిబాబు, అకడమిక్ డైరెక్టర్ రాంబాబు, పాఠశాల హెచ్ఎం ఏంజెల్, కో ఆర్డినేటర్ శెట్టి ప్రసాద్, సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఆర్‌జెడి నాగమణి

విద్యతోనే సమాజంలో గుర్తింపు

ప్రజాశక్తి -తాళ్లరేవు

విద్య ద్వారానే ప్రతి వ్యక్తికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని పాఠశాల విద్య ఆర్‌జెడి నాగమణి అన్నారు. పి.మల్లవరం జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులతో సోమవారం ఆమె మాట్లాడారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కష్టాన్ని మరువకుండా ఉన్నత చదువులు చదవడానికి కృషి చేయాలన్నారు. ఎందరో పేద విద్యార్థులు చదువు ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించారని తెలిపారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ వాడటం వల్ల చదువులో వెనుకబడుతున్నారని, అతివేగంతో బైకులు నడుపుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వీరబాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదిత్య ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి -గండేపల్లి

సూరంపాలెంలో ఆదిత్య యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం విజయవంతంగా నిర్వహించింది. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, గ్రామాభివృద్ధిపై అవగాహన పెంపొందించడం ఈ శిబిరం ముఖ్య లక్ష్యం. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు. శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ప్రతినిధులు, గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించారు. డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డీన్ డాక్టర్ డి.కిషోర్ మాట్లాడారు. గ్రామ పెద్దలు కుంచే రాజా, పంచాయతీ కార్యదర్శి ఎం.సత్యనారాయణ, డాక్టర్ బి.రాంబాబు పాల్గొన్నారు.

గర్భిణి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -తాళ్లరేవు

ఇటీవల కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మరణించిన గాడిమొగ చినవలసలకు చెందిన గర్భిణి పెసింగి మల్లేశ్వరి కుటుంబాన్ని ముమ్మిడివరం ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు సోమవారం పరామర్శించారు. రూ.20 వేలను గర్భిణి భర్త మల్లేశ్వరరావుకు అందజేశారు. మల్లేశ్వరి చిత్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ లర్పించారు. ప్రభుత్వం ద్వారా బాధిత కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం ఇవ్వడానికి నిర్ణయించినట్టు తెలిపారు. నడింపల్లి వినోద్, మాజీ జెడ్‌పిటిసి పెసింగి ఈశ్వరరావు, లంకే నూకరాజు, పెసింగి నాగబాబు, వాసు, మల్లాడి వరదరాజు, పులపకూర అప్పారావు, మల్లాడి ధర్మారావు చినవలసల, పెదవలసల గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కూటమి సర్కారుతో గ్రామాభివృద్ధి

ప్రజాశక్తి - తాళ్లపూడి

కూటమి ప్రభుత్వం ద్వారానే గ్రామాభివృద్ధి సాధ్యమని కొవ్వూరు ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని మలకపల్లిలో రూ.20 లక్షలతో నిర్మించనున్న సిసి డ్రెయిన్, పెద్దేవంలో రూ.36లక్షలతో నిర్మించే సిసి డ్రెయినేజీ నిర్మాణ పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. అలాగే నాలుగు కుటుంబాలకు మంజూరైన రూ.2,66,700 విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందించారు. ఆయన మాట్లాడుతూ అనుమతులు, నిధులు మంజూరు కాకుండా ఇటీవల పెద్దేవం గ్రామంలో డ్రెయినేజీ కోసం రోడ్లు తవ్వి పనులు నిలిపేశారని కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారులను పిలిచి మాట్లాడారు. ఎంపిపి సమక్షంలో తీర్మానం చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మలకపల్లి సర్పంచ్ రాపాక రాజేశ్వరి, ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, ద్విసభ్య కమిటీ నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమని రామకృష్ణ, ఎఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, వైస్ చైర్ పర్సన్ రేఖపల్లి మంగమణి, కూటమి నాయకులు, ఎంపిడిఒ వేణుగోపాల్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ సూర్జహాన్, ఎ ఎ ఒ రమాదేవి, పాల్గొన్నారు.

చినబాబు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - పెద్దాపురం

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముప్పన చినబాబు కుటుంబ సభ్యులను సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముప్పన శ్యామలాంబ, తాడి రాజశేఖర్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి -గొల్లప్రోలు

తుపాను కారణంగా కురిసిన వర్షంతో వరి పంట రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి కెవివి సత్యనారాయణ తెలిపారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఎఒ పర్యటించారు రైతులు నూర్చిన ధాన్యాన్ని పరిశీలించారు. వర్షానికి తడిసిన ధాన్యం రంగు మారకుండా ఐదు శాతం ఉప్పు ద్రావణం ఒక లీటర్ నీటికి 50 గ్రాములు కళ్ళు ఉప్పు కలిపిన ద్రావణం పిచికారీ చేయాలని, కుప్పలపై బరకాలు కప్పుకోవాలని, నూర్చిన ధాన్యాన్ని ఎండబెట్టుకోవడానికి వీలు లేకపోతే ధాన్యం మొలకెత్తకుండా ఉండడానికి కేజీ ఉప్పు 20 కిలోల ఊక కలపాలని తెలిపారు

ఫిర్యాదులపై శ్రద్ధ చూపండి

ప్రజాశక్తి - కొవ్వూరు

పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదులు సత్వరం పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒ రాణి సుస్మిత అధికారులకు సూచించారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఆమె పాల్గొని అర్జీలు స్వీకరించారు. మొత్తం ఏడు అర్జీలు అందినట్లు ఆమె తెలిపారు. వీటిని పరిశీలించి పరిష్కారాలు చూపాలని అధికారులను ఆదేశించారు.

ఐఎస్ఎన్.మూర్తికి సత్కారం

ప్రజాశక్తి - పెరవలి

ఖండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందని యినగడప సత్యనారాయణ మూర్తి(ఐఎస్ఎన్.మూర్తి)ని ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తి సత్కరించారు. ఆయన ఉద్యోగ విరమణ సభ సోమవారం పాఠశాల ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌సి హాజరై మాట్లాడారు. విద్యాశాఖలో ప్రస్తుతం అమలు చేస్తున్న కొన్ని విధానాలపై అసహనం వ్యక్తం చేశారు.

పేరు మార్పు

పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామానికి చెందిన పళ్ళ పద్మారావు తెలియజేయునది ఏమనగా మా కుమార్తె పేరు ఆధార్‌కార్డులో పళ్ళ పావని అని పొరపాటుగా నమోదయింది కాని అసలు పేరు **పళ్ళ దివ్యవాణిగా** గమనించ వలసిందిగా కోరుచున్నాను.

పళ్ళ పద్మారావు
డోర్‌నెం.4-16, దబ్బల దిబ్బ వీధి,
కట్టమూరు, పెద్దాపురం మండలం

డాక్యుమెంటు పడిపోయినది

రేకాడి రామచంద్రరావు S/o అర్జునరావు D.no. 9-4, ఓడలరేవు, అల్లవరం మండలం,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా **ది.18-01-2025వ** తేదీన తనఖా దస్తావేజు వ్రాయించి రిజిస్టర్ చేసి నాకు ఇచ్చినారు. అందుకు సంబంధించిన అల్లవరం SRO లో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ పారీఖత్తు దస్తావేజు **నెం.591/2021ను** కూడా ఇచ్చినారు.సదరు తనఖా దస్తావేజునకు **ది.24-11-2025వ** తేదీన సవరణ దస్తావేజు వ్రాయించుకొని రిజిస్టర్ చేయించుకుని అల్లవరం నుండి తుమ్మలపల్లి మా ఇంటికి వెళ్లి చూసుకొనగా సవరణ దస్తావేజు నిమిత్తం బయటకు తెచ్చిన ఒరిజినల్ పారీఖత్తు దస్తావేజు మార్గమధ్యలో జారి పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. దొరికిన వారు ఈ అడ్రస్ కు అందజేయగలరు.

కంచే రోహిత్
S/o.లక్ష్మీ ప్రసాద్, తుమ్మలపల్లి గ్రామం.
అల్లవరం మండలం పిన్ కోడ్:533217
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్:9573019361

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
E.P.No.57/2024 in O.S.No.123/2017

Between:-
Sabbella Tulasidas Reddy
Sabbella Murali Krishna
Karri Rama Chandra Redy **...DHRS**
And
Allada Mallikharjun S/o. Bhavani Prasad, Hindu, Aged 57years, D.No.2-58-1228, Real Estate Business, AVR Vihar, Plot No.505, Sambhu Nagar, Rajamahendravaram. **...JDR**

పై నంబరు E.P లో JDR అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్సు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.12-12-2025సం॥రం** తేదీ ఉదయం **10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై E.P లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు E.Pను మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
M.ధర్మారెడ్డి
అడ్వకేట్, కాకినాడ
రాజమండ్రి **P.R.J.కృష్ణ**
1-12-2025 అడ్వకేట్, రాజమండ్రి

నోటీసు
మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా,అనపర్తి జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P.No.10/2023
O.S.No.161/2021

Between:-
వెలగల వెంకట రామకృష్ణారెడ్డి
...డిక్రిహోల్డర్(DHR)/ వాది
మరియు
పంపన శివ కుమార్
...జడ్జిమెంట్ డెబ్టార్/ప్రతివాది.

పంపన శివ కుమార్, S/o. రాము, హిందూ, వయస్సు 28 సం.రంలు, వ్యాపారం-వ్యవసాయం, డోర్ నెం. 1-131, ముస్లింల ఇంటి దగ్గర, వెదురుపాక సావరం గ్రామం, రాయవరం మండలం, డా॥బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా.
జడ్జిమెంట్ డెబ్టార్ / ప్రతివాది.

పై నెంబరు సేల్ E.P. పిటీషన్ నందు శ్రీ కోర్టు వారు జారీ చేసిన ఆర్డర్ 21 రూల్ 64 సేల్ నోటీసు నందు మీకు నోటీసు ఎన్నిమార్లు పంపిననూ మీరు ఉద్దేశపూరకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే పై కేసులో జడ్జిమెంట్ డెబ్టార్ (JDr) / ప్రతివాది. అయిన మీకు ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు జారీచేసిన ఉత్తర్వులు ప్రకారం సదరు పై సేల్ EP పిటీషన్లో సేల్ నోటీసు నందు మీ హాజరు నిమిత్తము ది.19-12-2025వ తేదీనాటికి పై E.P. 10/2023 పిటీషన్ వాయిదా ఉన్నదని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున పై వాయిదా తేదీ అయిన **ది.19-12-2025వ** తేదీన మీరు ఉదయం **10.30గం॥లకు** పై శ్రీకోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారాగాని హాజరై ఏమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్నట్లయిన తెలియజేసుకొనవలసి నదిగా మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులననుసరించి)
సబ్బెళ్ళ సూరారెడ్డి
అనపర్తి
అనపర్తి, వెదురుపాక సావరం
ది.01-12-2025 సెల్.9989341249

పేపరు ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టులో పెద్దాపురం
I.P.No.10/2025

Between:-
త్రహాది సురేష్ **...పిటిషనర్**
మరియు
కొత్తసూర్యప్రకాష్ మరియు వగైరా **...రెస్పాండెంట్స్**

R1. కొత్త సూర్య ప్రకాష్S/o.వెంకటరావు, వయస్సు 50 సం.లు, హిందువు, కిరాణా వ్యాపారం, పల్లపు వీధి, జగ్గంపేట, కాకినాడ జిల్లా, పెద్దాపురం J.C.J.C.
R2. కుంచం హరనాథ్ గుప్త S/o.నూకరాజు, వయస్సు 50 సం.లు, హిందువు, వ్యాపారం, D.No.6-168/1, మెయిన్ రోడ్, జగ్గంపేట, కాకినాడ జిల్లా. పెద్దాపురం J.C.J.C.
R3. తోట అజయ్ కుమార్ S/o.శ్రీనివాసరావు, వయస్సు 38 సం.లు, హిందువు, ఉద్యోగి, D.No.49-54-16/2, B.S లేఅవుట్, 1వ లైన్, సీతమ్మధార, విశాఖపట్నం, విశాఖపట్నం J.C.J.C.
R4. మాదిరెడ్డి రామ చక్రం S/o.చంద్రరావు, వయస్సు 36 సం.లు, హిందువు, వ్యాపారం, D.No.4-124, కట్టమూరు, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా, పెద్దాపురం J.C.J.C.
R5. చెరకు శ్రీను S/o.తెలియదు, వయస్సు 45 సం.లు, హిందువు, పాల వ్యాపారం, చిన ఏలూరు, ప్రత్తిపాడు మండలం, కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు J.C.J.
R6. సలాది సునీత W/o.లేట్ దాసు, వయస్సు 45 సం.లు, హిందువు, గృహిణి, S.Cపేట, జగ్గంపేట, జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా. పెద్దాపురం జె.సి.జె.సి.
R7. ఆఫీసియల్ రిసీవర్, ఆఫీసియల్ రిసీవర్ కార్యాలయం, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ కోర్ట్ కాంపౌండ్, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం J.C.J.C, E.G జిల్లా

పై నంబరు పిటిషన్ **ది03-12-2025** వ తేదీన పై కోర్టు నందు వాయిదా అయివుంది. పై పిటిషన్ నందు మీకు ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టున **ది03-12-2025** ఉదయం **10-30 గంటల** నుండి మీరు స్వయంగా కానీ మీ న్యాయవాదితోగాని శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయిమీ వాదనను తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్పు చెబుదురు.

(శ్రీ కోర్టువారి ఆర్డర్ ప్రకారం)
పెద్దాపురం **M.K.మొహియుద్దీన్**
ది.15-10-2025 అడ్వకేట్, పెద్దాపురం

ప్రకటన
మహారాజశ్రీ పెద్దాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.P.No.12/2025

Between:-
నిమ్మల సీతామహాలక్ష్మి భర్త ఫణి, 38సం॥లు, గృహిణి, డోర్‌నెం.2-113, ఉప్పులూరు, ఉండిమండలం, ప॥గో॥జిల్లా.
మరియు
1. మద్దిపూడి వెంకట్రావు తండ్రి లేటు పెద్దరాజు, 59సం॥లు, వ్యవసాయం, డోర్‌నెం.3-6-8, మిరపకాయల వారి వీధి, పెద్దాపురం, కాకినాడజిల్లా.
2. మద్దిపూడి రమ్య @ అంచె రమ్య భర్త జగదీష్, 28సం॥లు, గృహిణి, D/o. మద్దిపూడి వెంకట్రావు, డోర్‌నెం.3-6-8, మిరపకాయల వారి వీధి, పెద్దాపురం, కాకినాడజిల్లా.
3. అంచె యాదార్థ్ తండ్రి జగదీష్, 2సం॥లు మైనర్ సం॥రాలు తల్లి మద్దిపూడి @ అంచె రమ్య భర్త జగదీష్, 28సం॥లు, గృహిణి, డోర్‌నెం.3-6-8, మిరపకాయల వారి వీధి, పెద్దాపురం, కాకినాడజిల్లా.
4. అఫీషియల్ రిసీవర్, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా.

పిటీషనరు దాఖలు చేసిన ప్రకటన

పై నెంబరు పిటీషనులో 1వ రెస్పాండెంటును Insolvent గా డిక్లేర్ చేయమనిన్నీ, ది.7-7-2025 తేదీగల దస్తావేజు **నెం.2683/2025** గల 2,3 రెస్పాండెంట్లు పేరున 1వ రెస్పాండెంటు వ్రాయించి ఇచ్చిన దస్తావేజును Fradulent దస్తావేజుగా డిక్లేరు చేయమని కోరుచూ దాఖలు చేసిన పై నెంబరు పిటీషను పై ఎవరికైనా ఆక్షేపణలు అభ్యంతరాలు ఉన్నఎడల **ది.15-12-2025** తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం **గం॥10.30ని॥లకు** హాజరై తెలియపరుచు కోవలెను. లేనిఎడల ఎవరికి ఏవిధమైన ఆక్షేపణలు లేవని తీర్మానించడమగును.

సాదే నరసింహారావు
అడ్వకేట్, రామారావుపేట
పెద్దాపురం పెద్దాపురం
1-12-2025 సెల్.9885084194

ప్రకటన
మహారాజశ్రీ ప్రత్తిపాడు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 12/2023, M.P. 89/2018
O.P. 29/2011

Between:
M/s. శ్రీ ధనలక్ష్మి మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, కాకినాడ, ప్రొప్రయిటర్ బై ఇట్స్ జనరల్ మేనేజర్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ పసుమర్తి వీర పైడన్న చెట్టి, S/o. అప్పారావు (లేటు) ***...DHR***
మరియు
శ్రీ తటవర్తి అయ్యన్నదొర & 10 మంది ఇతరులు ***...JDRs***

To:
1. తటవర్తి అయ్యన్నదొర, S/o. లేటు దేవి వెంకన్న దొర, 51 సం॥లు, డో.నెం. 2-6-3, రైల్వేస్టేషన్ రోడ్డు, అన్నవరం, శంఖవరం మండలం, ప్రస్తుతం కాకినాడ జిల్లా. ***-1వ JDR***
2. తటవర్తి నరశింహ వరహాలు, S/o. లేటు దేవి వెంకన్న దొర, 39 సం॥లు, డో.నెం. 2-6-3, రైల్వేస్టేషన్ రోడ్డు, అన్నవరం, శంఖవరం మండలం, ప్రస్తుతం కాకినాడ జిల్లా. ***-9వ JDR***
3. తటవర్తి చిట్టిబాబు, S/o. లేటు దేవి వెంకన్న దొర, 48 సం॥లు, డో.నెం. 2-6-3, రైల్వేస్టేషన్ రోడ్డు, అన్నవరం, శంఖవరం మండలం, ప్రస్తుతం కాకినాడ జిల్లా. ***-10వ JDR***

పై నెంబరు E.P. 12/2023 లో JDR లు అయిన మీ ముగ్గురికి అనగా 1వ JDR, 9వ JDR, 10వ JDR లకు DHR గారు ఎన్నిమార్లు నోటీసు బేటాను కట్టిననూ మీ ముగ్గురు అందుకోకుండా తిప్పి పంపించివేయు చున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారంగా ఈ ప్రకటన మూలముగా మీ ముగ్గురికి తెలియజేయునది ఏమనగా, **ది. 08-12-2025వ తేదీన** మీరు ముగ్గురు న్యాయవాది కృతముగా గాని, స్వయముగా గాని, పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10.30 నిమిషములకు** హాజరుగా ఉండవలయును. లేని యెడల మీ ముగ్గురిని ఎక్స్‌పార్టీ చేసి, మీ పరోక్షమున దావాను తీర్మానించెదరని తెలియజేయడమైనది.

కొత్తకోట సత్య సూర్యనారాయణ
అడ్వకేట్, పిఠాపురం
సెల్: 7013500599, 9059929277